# గ్రామ సచివాలయాలు 12,671

- రెండు వేల జనాభాకో పరిపాలన వ్యవస్థ
- కార్యదర్శి సహా 11 మంది ఉద్యోగులు
- ఒకటి, రెండు రోజుల్లో నియామక ప్రకటన

**ఈనాడు, అమరావతి:** రాష్ట్రంలో కొత్తగా 12,671 గ్రామ సచివాలయాలు ఏర్పాటు కానున్నాయి. అక్టోబరు 2 నుంచి అమల్లోకి వచ్చే గ్రామ సచివాలయ వ్యవస్థపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రాథమికంగా ఆమోదించింది. రెండు వేల జనాభాకో సచివాలయాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ప్రజల ముంగిటకే పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు ఒక్కో సచివాలయంలో కార్యదర్శితో సహా 11 మంది ఉద్యోగులు బాధ్యతలు నిర్వహించనున్నారు. అవసరమైన ఉద్యోగుల నియామకం కోసం ఒకటి, రెండు రోజుల్లో ప్రకటన వెలువడనుంది. 12 ప్రభుత్వ శాఖలను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నారు. ఉద్యోగుల నియామకానికి శాఖలవారీగా పరీక్ష పాఠ్యాంశాలను (సిలబస్) తయారుచేస్తారు. జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) ఆధ్వర్యంలో ప్రక్రియ పూర్తి చేయనున్నారు.

గ్రామ సచివాలయ ఉద్యోగులు నిర్వహించాల్సిన బాధ్యతల వివరాలు ఈనాడు.నెట్‌లో

| జిల్లా | గ్రామ సచివాలయాలు |
|---|---|
| అనంతపురం | 1,196 |
| చిత్తూరు | 1,096 |
| తూర్పుగోదావరి | 1,330 |
| గుంటూరు | 1,053 |
| కృష్ణా | 933 |
| కర్నూలు | 953 |
| నెల్లూరు | 703 |
| ప్రకాశం | 919 |
| శ్రీకాకుళం | 1,253 |
| విశాఖపట్నం | 807 |
| విజయనగరం | 726 |
| పశ్చిమగోదావరి | 1,036 |
| కడప | 666 |